


# బ్రతుక నేర్చినవాడు

సీతాపతి అడ్వొకేటుగా పట్టా పుచ్చుకొనే సరికి అయిదువేలరూపాయల అప్పుతో బయటపడ్డాడు. పట్టా తీసికొని జిల్లాకోర్టుకు వచ్చిన మొదటిరోజు అతని ఊహలకు అంతు లేదు. క్రొత్త నల్లకోటు, క్రొత్త గౌను, క్రొత్త కాలరు, బాండ్స్...క్రొత్త దుస్తులలో పదకొండుగంటలకు ఒక పావుగంట ముందుగానే వచ్చి జిల్లాకోర్టు హాలులో కూర్చున్నాడు. ఆ హాలులో పెద్ద క్రిమినల్ అడ్వొకేట్లు, సివిల్ అడ్వొకేట్లు, గవర్నమెంటు ప్లీడరు, పబ్లిక్ ప్రాసిక్యూటరు ... వీళ్ళందరిమధ్యా తానూ, తనంత గొప్పవాడు ఇటు లే దన్నట్లుగా ఊహించుకొన్నాడు. ప్రస్తుతం ప్రముఖస్థానాలు ఆక్రమించుకొన్న జడ్జీలు, విశ్వవిఖ్యాతిని గాంచిన అడ్వొకేట్లు అతనిఊహాప్రపంచంలో ఒక్కసారిగా కనుపించారు. తనసుగురించికూడా కొన్నాళ్ళ తర్వాత వచ్చిన కొత్తలాయర్లు అలాగే అనుకొంటారనీ, అనతికాలంలోనే తానొక

## పేరాబత్తిని ఈశ్వరరావు

లీడింగ్ అడ్వొకేటు కాగలనని ... ఇలాంటి ఆలోచనలతో సీతాపతి పారంతటి మధ్యా కూర్చొని ఎంతగానో సంబరపడిపోయాడు.

ఇంతలోకి జిల్లాజడ్జీగారు వచ్చి కూర్చొన్నారు. వారిని చూడగానే సీతాపతి ఊహాపథం వెంటనే ఇంకొకవిధంగా మళ్ళింది. తానంతగా ప్రాక్టీసులో విజయాన్ని సాధించలేకపోతే ఏ జిల్లా మునసబుగానైనా వెళ్ళొచ్చుకదా అని ధైర్యంగా అనుకొన్నాడు.

* * *

ఇలాంటి ఆలోచనలు ఆలోచించుకొంటూనే సీతాపతి కోర్టుఆవరణలో తిరుగుతూ ఉండేవాడు. అందుకే ఎప్పుడూ ఠీవిగా, ఇస్త్రీమడతలు నలగని దుస్తులతో, మితభాషిగా...పెద్ద సీనియర్ పోజుపెట్టి తిరుగుతూ ఉండేవాడు. చిల్లరమల్లర కేసులు వింటూకూర్చొంటే అనుభవం లభించదని, సీతాపతి ఎప్పుడూ పెద్దపెద్ద కేసులూ, పెద్ద పెద్ద దావాలూ వింటూవచ్చేవాడు. ఇలాగే సీతాపతికి తెలియకుండానే మూడు సంవత్సరాలు దొర్లిపోయాయి.

# బ్రతుకనేర్చిన వాడు

సీతాపతి హాస్య సీనియర్ అడ్వొకేటు గారి దగ్గర జూనియర్‌గా చేరటం, క్రిమినల్ కేసు చేపట్టడం, కుమారుడ్ని అకారణంగా చేసి పెట్టడం, వాళ్ళ పెళ్ళి నేను లిగించటం కొంత కాలం పెట్టడం ఈ నాలుగు సంవత్సరాల లో అతడు సంపాదించిన అనుభవం మాత్రం, ప్రాక్టీసు రాలేదు.


సీతాపతిని కట్టిగా ముద్దుకరగని ప్రేమ చూపిన అతడు దానికి కూడా సిద్ధం లేదు. అటువంటివాడు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో సంసారం పెట్టి అద్దె యింటిలో కాపురం చేయటం అంటే తేలికగా సాధ్యమవదు. అందుచేత సీతాపతికి ఈ నాలుగు సంవత్సరాలలో ఆదాయం లేదు. ఏదోగా అప్పు చేయటం జరిగింది.

ఈ పరిస్థితుల్లో సీతాపతికి ఏమి చేయాలో అర్థం కాలేదు. ఏదో విధంగా ఒకరోజు ఆఫీసు గదిలో కూర్చొని పనిపాట్లు లేక ఉన్నాడు. సుమతి వచ్చి ప్రక్కన చేరాడు. ఆ చిన్న మాటల లో నోటి ముద్దుకుడు అయిన ఏదో సలహా ఇచ్చారు: "ఈ పెద్ద కోర్టుల్లో చాలా మంది అడ్వొకేట్లు వున్నారు. బాగా పేరున్న వాళ్ళ ప్రాక్టీసు ప్రారంభం కాదు. ఇలా మిగిలితే ప్రయోజనం లేదు. క్రొత్తగా వచ్చిన అడ్వొకేట్లు ఆయా మేజిస్ట్రేటు కోర్టులకు కొంతకాలం శ్రద్ధగా అంటిపెట్టుకొని వుంటే ఏ ఒకటో రెండో... అంటూ సలహా ఇచ్చాడు."

సీతాపతికి ఆ సలహా నచ్చింది. ఇంతవరకూ తాను సివిల్ లాయరు అవ్వాలనిగాని, క్రిమినల్ లాయరు అవ్వాలనిగాని ఆలోచించి నిర్ణయించుకో లేదు. అందుచేత అతను చెప్పినట్లు ప్రయత్నించి చూద్దామని మరునాటినుంచే సీతాపతి జిల్లాలోని మేజిస్ట్రేటు కోర్టులకు హాజరవటం ప్రారంభించాడు.

దరిద్రుడి ఇంటికి ఎక్కడికి వెళ్ళినా ఒకే విధంగా వుంటుంది. సీతాపతి రెండు సంవత్సరాలు మేజిస్ట్రేటు కోర్టుల్లో కాలక్షేపం చేసినా ప్రయోజనం లేకపోయింది.

సీతాపతి తనకు ప్రాక్టీసు రాకపోవటానికి కారణమేమిటా అని ఎన్ని విధాలుగా ఆలోచించినా అదొక తీరని ప్రశ్న అయిపోయింది. విద్యార్థిగా అతను చాలా తెలివైనవాడే. ఎఫ్. ఎల్. లో ఫస్టుక్లాసు, బి. ఎల్. లో సెకండుక్లాసు, బార్ కౌన్సిల్ పరీక్షల్లో రాంక్‌లోనూ పాసు అయ్యాడు. క్రొత్త "కళ" అతని ముఖవర్చస్సుమీద వుంటుంది.




"రెండు తీయాలిసార్. ఒకటి నా పైపన్ను, రెండోది ఇంటిపన్ను..."

-చిత్రకారుడు : శ్రీ

పోనీ వృత్తిమీద శ్రద్ధలేదా అంటే ప్రతి రోజూ ఉదయం 11 గంటలకు వచ్చి సాయంత్రం 5 గంటలవరకూ కోర్టులో కూర్చొని కాలక్షేపం చేస్తుంటాడు. అయినప్పటికీ అతనికి ప్రాక్టీసు రాలేదు. ఆనాటికీ ఈనాటికీ సీతాపతికి తనలోగల లోపమేమిటో అర్థం కాలేదు.

* * *

సీతాపతి మేజిస్ట్రేటు కోర్టులకు వచ్చిన క్రొత్తలో ముద్దాయి ముగ్గురు దొంగలు (ఖైదీలు) సీతాపతికి నమస్కారాలు పెట్టి దగ్గరచేరారు. "మీరు కేసులు వప్పగిస్తాం. మీరు యిచ్చేఫీజులో సగం మాకు యివ్వాలి" అని అడిగారు. వారి ప్రకారం ఆయన తటపటాయిస్తున్నాడని. అందుచేత సీతాపతి ఆనాటికి ఒప్పుకోలేదు. వారితో వాళ్ళు సీతాపతిని అదోలాగా చూచి వ్యంగ్యంగా నవ్వి వెళ్ళిపోయారు. ఆతర్వాత చాలరోజులకు సీతాపతికి తెలిసింది. పెద్ద పెద్ద లాయర్లలో చాలా మందికి అలాంటి దొంగలు ఏదో ఒకరూపంలో వుంటూ వుంటారని.

సీతాపతి ఆరుసంవత్సరాల ప్రాక్టీసులో ఆర్జించింది—సంపాదించిన దల్లా, ఆ సంక్షేమం చేయలేని పొట్ట, పెరిగిన సంసారం అప్పు, (చదువులు కూడా చేసేటప్పుడు) సీనియర్ అడ్వకేటు అనేపేరు... వీటితో పాటు అనాదిజీవితం, మితిమీరి కలిగిన దిగులు. ఇక అతనికి అప్పులు పుట్టటం కూడా అతికష్టమైపోయింది. పెద్దమ్మాయికి అప్పుడే ఎనిమిదేళ్ళు నిండిపోయాయి. ఈ విషయాలు సీతాపతిని మరింత విచ్చిన్నాన్నిగా చేసినయి.

ఉన్నపాళంగా సీతాపతి ఎవరికీ చెప్పకుండా వూరువదలి వెళ్ళిపోయాడు.

* * *

రంగారావుగారికి వింతైన అనుభవం కల్గింది. ఈ రోజు ఆయన మేజిస్ట్రేటుగా పదవి చేపట్టారు. ఇల్లు దగ్గరగా చూచుకొన్న తర్వాత సంసారము తీసికొని రావచ్చునని రంగారావు ఒకహోటల్‌లో విడిది చేసి ఉన్నారు. రావటం తిన్నగా కోర్టుకే వచ్చారు. అదో అధికారము. కోర్టుకి రాగానే మేజిస్ట్రేటు జవాను అతనికి ఎదురుగా వచ్చి నమస్కారం చేశాడు. రంగారావు అప్రయత్నంగా చూచి తెల్లబోయాడు. అతన్ని ఎక్కడో చూచినట్లు. కాని ఎంత ప్రయత్నించినా గుర్తుకు రాలేదు. కాని ఏదో తెలియని ఆవేదన రంగారావుని బాధించసాగింది. ఆ జవాన్ని తాను ఎప్పుడో ఎక్కడో చాలారోజులక్రిందట చూచినట్లు, అతనికి తనతో గాఢపరిచయం వున్నట్లు తన అంతరాత్మ చెబుతూవుంది. అందుకే రంగారావు అయిదునిమిషాలు ఆ జవాను కేసి తేరిపారచూచి "నీపేరు" అని అడిగారు.

ముకుళించుకుపోయిన వర్చస్సు, కృశించిన శరీరం, అలసిపోయి నీరసించిన కళ్ళు, పాలిపోయిన ముఖం జీవితంలోని కష్టాలన్నింటిని చూచి వచ్చినట్లు కనబడింది ఆ ముఖాన్ని, తేరిపారచూచి మేజిస్ట్రేటు కంఠం ఇలా ఉంది. "మీరు నాకు బాగా తెలుసు. మీరు క్రొత్తగా వచ్చిన వారు గనుక గుర్తుకు రావటం లేదు. నాపేరు సీతాపతి. పూర్తి వివరాలు ఛాంబర్‌లో విన్నవించుకొంటాను" అని తల వంచుకొని ఛాంబర్ వైపుకు వెళ్ళిపోయాడు.

రంగారావు తెల్లబోయాడు. ఇది కలా? నిజమా? సీతాపతిని తాను యీవిధంగా చూడాలేమిటి? సీతాపతి - నా క్లాసుమేటు. నాకన్నా ముఖ్యస్నేహితుడు. నాకన్నా

గారితో కలిసి అప్రెంటీస్ చేసి, కొన్నాళ్ళ పాటు జిల్లాకోర్టులో వాళ్ళనాన్న, సీతాపతి అడ్వొకేట్లుగా ప్రాక్టీసుచేశారు. ఇతడు మద్రాసురాష్ట్రంనుంచి ఎప్పుడు వచ్చేశాడు. ఈ వుద్యోగం ఏమిటి?...ఇలా తనకై తానే ప్రశ్నించుకొంటూ రంగారావు త్వరత్వరగా ఛాంబర్స్‌లోనికి వెళ్ళి పోయారు.

వెళ్ళి కూర్చోగానే "సీతాపతీ! నీవు మానాన్నగారు తెలుసా?" అని ప్రశ్నించాడు; అంతకుమించి యింకేమీ అడగడం యిష్టంలేక.

సీతాపతికి కళ్ళనిండా నీళ్ళు తిరిగినయ్. అతను నీరసంగా చిన్న నవ్వు నవ్వాడు: "ఇన్నాళ్ళవరకూ ఎవరూ నన్ను గుర్తించలేదు. ఈనాటికి మీచే గుర్తించబడ్డాను. ఈనాడు యీ ఉద్యోగంలో నేను ఎంతో సుఖంగా వున్నాను. ఇలాగే ఎవరికీ తెలియకుండా యీ నాజీవితాన్ని యిలా పూర్తి చేద్దామనుకొన్నాను. మీనాన్నగారు, నేను, అప్రెంటీస్ చేసేటప్పుడు, ప్రాక్టీసు చేసే రోజుల్లో ప్రతిరోజూ మీ యింటికివచ్చేవాడిని. మీ రప్పుడు జూనియర్ ఫారమ్స్ చదువుతూ వుండేవారు".

"అవును. ఇప్పుడు బాగాగుర్తుకువచ్చావు. నన్ను ఎప్పుడూ వెంటబెట్టుకొని తిరుగుతూ వుండేవాడివి. మూడుసంవత్సరాలు ప్రాక్టీసు చేయగానే మా నాన్నగారు జిల్లా మునసబు అయ్యారు. మేము వూరు వదలి వెళ్ళి పోయాము."

"నిజమే! ఆ తర్వాత యింకొక మూడు సంవత్సరాలు నేను ప్రాక్టీసుచేసి పాడయ్యాను. నాకు జీవితంమీద విరక్తిపుట్టింది. అలా ఎన్నాళ్ళు ప్రాక్టీసుచేసినా నాబ్రతుకు దుర్భరమని తోచింది. ఇంట్లోని నగలూ, వస్తువులూ...అన్నీ అమ్మివేసి అప్పులుతీర్చాను. చివరకు 'లా' పుస్తకాలు,...గౌనుతో సహా అమ్మివేశాను. నిరర్థక చదువులవల్ల సాధించానని డిగ్రీలు, ఎస్. ఎస్. ఎల్. సి. రిజిష్టరు తగులబెట్టివేశాను. అడ్వొకేటు కంటే ప్రస్తుతం నేను చేసే యీ జవాను ఉద్యోగమే నాకు నాలుగు డబ్బులు తెచ్చియిస్తోంది. కాని యీ ఉద్యోగానికి నేను మద్రాసురాష్ట్రంలో నోచుకోలేదు. అక్కడ అడ్వొకేటుగా తెలిసిన నాకు ఎవరూ యిలాంటి ఉద్యోగం యివ్వరు. అందుచేత అక్కడనుంచి బయలుదేరి ప్రస్తుత ఆంధ్రరాష్ట్రంలోపడ్డాను. అవకాశం దొరకిన ప్రతి ఉద్యోగంచేశాను. అలా కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి. చివరకు యీ జిల్లాలోని ఒక జడ్జీగారు ఆశ్రయంయిచ్చారు. నేను చదువుకొన్నాననిగాని, గౌరవ కుటుంబీకుడనని గాని చెప్పుకోలేదు. అందుచేతనే యీబిళ్ళ బంట్రోతు ఉద్యోగం తేలికగా దొరికింది. నాలుగు సంవత్సరాలనుంచీ యీ ఉద్యోగంలో వున్నాను. కొట్టివేసిన


## చదవాలి-సుఖపడాలి

దాంపత్య జీవితంలో కలహాలులేకుండా, శారీరమనోవ్యాధులు నివారించుకొనుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న కొన్ని అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒకసంతు భాగమువుకు 30 సంతులరకం నష్టమువుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, వీర్యాల నదులువల్ల ఫలితాలు, వాటిలో లోపాలువల్ల బిడ్డ పరిణామాలు, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి కనుగొన్న మార్గాలు, కుటుంబ నియంత్రణమార్గాలు, యింకా మీ జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అన్ని సంగతులు, "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో వున్నాయి. వెల రు. 3-50. పోస్టు ఖర్చు ఉచితం. ఇది క్రిందిచోటే దొరుకును. 'దేశసేవ ప్రచురణలు, అశోకనగర్. విజయవాడ.' ఆంధ్రదేశం వ్రాసె వి. పి. పోస్టుద్వారా మీకూ పంపబడును.







# బ్రతుకనేర్చినవాడు

ప్రతికేసులోని ముద్దాయి నాకు ఒక రూపాయి యీనాముగా యిస్తారు. ఎలా లేదన్నా యీ రూపంలో రోజుకు మూడు, నాలుగు రూపాయిలు వస్తయ్. వాయిదాలు త్వరగా వేయించుకోవడానికి, పూచీకత్తులు త్వరగా తీసికోవడానికి, బెయిల్ పిటీషన్లు వగైరాలకు ఒకటీ ... రెండు రూపాయిలు వస్తూనే వుంటయ్. జీతం ఎలాగూ వున్నదాయె. పండుగలకు అడ్వొకేట్లు యిచ్చే మామూళ్ళలోనే ఆ పండుగలు వెళ్ళిపోతున్నయి. ఇలా నా కుటుంబం కేలికగా జరిగిపోతూ వుంది. అదృష్టం వున్న నెలలో ఒక పాతికో, పరకో వెనకేసుకొంటున్నాను కూడాను. ఇలా, కాలం మారిన కాలం వెళ్ళిపోతూవున్నది. యిక్కడకు వచ్చే అధికారులు ఆంధ్రదేశంలోని వారు కావడంచేత నే నెవరైనదీ ఎవరికీ తెలియదు. మీరు యిలా ఎలా వచ్చారో... ”

“ మా నాన్నగారు రిటైర్ అయ్యాక ఆంధ్రా హైకోర్టులో ప్రాక్టీసు పెట్టినారు. నేను వారిదగ్గరే ప్రాక్టీసు చేస్తూ యీ ఉద్యోగానికి సెలెక్టు అయ్యాను. ”

యింతలోకే క్రొత్త మేజిస్ట్రేటుగారిని కలసికోడానికి గుమాస్తాలు అందరూ రావడంతో వాళ్ళమాటలు ఆగిపోయినయ్.

* * *

సీతాపతి యీ నాటికీ బిళ్ళ బంట్రోతుగానే బ్రతుకుతున్నాడు. రంగారావు కూడా తానున్నంతకాలం సీతాపతి విషయం ఎవరికీ చెప్పలేదు.

* * *

సీతాపతి కోర్టుకు వచ్చే అడ్వొకేట్లను ప్రతిరోజూ చూస్తూనే వుంటాడు. కేసులు జరుగుచున్నపుడు ఓప్రక్క ఓరగా కూర్చొన్న సీతాపతి ఆ అడ్వొకేట్లనందర్నీ అర్ధనిమీలిత నేత్రాలతో చూస్తూ, అదోక విధంగా ఆలోచిస్తూ పరధ్యాన్నంగా కూర్చొంటాడు. అతన్ని చూచి అడ్వొకేట్లు ‘సీతాపతి కునిపాట్లు పడుచున్నాడు.’ అని అనుకొంటారే గాని అతని ఆలోచనల లోని లోతులు ఎవరికి తెలుస్తయి గనుక. అతడు కొన్నాళ్ళపాటు అడ్వొకేటుగా జీవితంలో కునికిపాట్లుపడి యీనాడు కళ్ళు తెరచాడు. కాని యిప్పటికీ అడ్వొకేట్లమనే ఆత్మవంచనతో, మిథ్యా అహంభావముతో చావలేక బ్రతికే కళ్ళు తెరవలేని కొందరి అడ్వొకేట్లకు తాను యింకా కునికిపాట్లు పడుతున్నట్లుగానే కనుపిస్తూ వుంటాడు. వి.ఎ.కే. మురి. ★

